ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది : 26-08-2025 సమయం : 1810 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి చేనేత రంగానికి సుమారు 1000 కోట్ల రూపాయల నిధుల విడుదల చేశామని, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.
2. రాష్ట్రం లో యూరియా కృత్రిమ కొరత సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఎక్సైజ్ పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హెచ్చరించారు.
3. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆయన మంత్రివర్గ సహచరులు బీహార్ ఎన్నికల ప్రచారంపై దృష్టి సారించి, యూరియా కొరతను ఎదుర్కొంటున్న తెలంగాణ రైతులను నిర్లక్ష్యం చేశారని బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు విమర్శించారు.
4. ఐఎన్ఎస్ ఉదయగిరి, ఐఎన్ఎస్ హిమగిరి యుద్ధ నౌకలను రక్షణ శాఖ ఈ రోజు భారత నౌక దళంలోకి చేర్చింది.

-------------------------

**రాజన్న సిరిసిల్ల జిల్లా**

ఇందిరా మహిళా శక్తి పథకంతో నేతన్నలకు మహర్దశ పట్టిందని చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సిరిసిల్ల పట్టణంలోని నేత కార్మికులకు నేతన్న పొదుపు పథకం కు సంబంధించిన చెక్కులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి ఈ రోజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తమ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి చేనేత రంగానికి సుమారు 1000 కోట్ల రూపాయల నిధుల విడుదల చేశామన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 4963 మంది వస్త్ర పరిశ్రమ

కార్మికులకు 24 కోట్ల 80 లక్షలు రూపాయలు పంపిణీ చేశారు. అలాగే నేతన్న భీమలో నమోదయ్ మరణించిన 12 మంది కార్మిక కుటుంబాల నామినీలకు ఒక్కొక్కరికి ఐదు లక్షల రూపాయల చొప్పున మొత్తం 60 లక్షల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు.

**PTC -RS**

-----------------------

**UREA:**

రాష్ట్రం లో యూరియా కృత్రిమ కొరత సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఎక్సైజ్ పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హెచ్చరించారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న యూరియా నిల్వలు, సరఫరాపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంత్రి సమీక్ష నిర్వహించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ....... యూరియా విషయంలో కలెక్టర్లు జిల్లా అధికారులతో సమన్వయం చేసుకుంటూ.. సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. ప్రైవేట్ డీలర్ల వద్ద ఉన్న యూరియా నిల్వలను రైతులకు వెంటనే అమ్మే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**Byte జూపల్లి కృష్ణారావు**

**PTC/MBBN**

-----------------------

**BRS**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆయన మంత్రివర్గ సహచరులు బీహార్‌లో ఎన్నికల ప్రచారంపై దృష్టి సారించి, తీవ్రమైన యూరియా కొరతను ఎదుర్కొంటున్న తెలంగాణ రైతులను నిర్లక్ష్యం చేశారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు K. తారక రామారావు విమర్శించారు. సామాజిక మాద్యమం X లో తమ వరుస పోస్ట్ లలో తారక రామారావు కాంగ్రెస్ ప్రభుత్వ ప్రాధాన్యతలను ప్రశ్నించారు. ప్రజలు - కాంగ్రెస్, బీజేపీల నిర్లక్ష్యాన్ని గమనిస్తున్నారని, ప్రభుత్వం వెంటనే రాష్ట్రంలో యూరియా కొరతను తీర్చాలని ఆయన డిమాండ్ చేశారు

**X**

----------------------------

**YATRA**

బీహార్‌లోని సుపౌల్‌లో జరుగుతున్న 'ఓటర్ అధికార్ యాత్ర'లో లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో సహా పలువురు మంత్రులు పాల్గొన్నారు. ఆర్జేడీ నాయకుడు - తేజస్వి యాదవ్, రాబర్ట్ వాద్రా, ప్రియాంక గాంధీ, ఇండి కూటమికి చెందిన పలువురు నాయకులు కూడా ఈ యాత్రలో పాల్గొన్నారు.

**DESK**

-----------------------

**SAND BAZAR**

సంగారెడ్డి జిల్లాలోని సంగుపేట-జోగిపేట జంక్షన్‌లో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ ఈరోజు ఇసుక బజార్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రి... మధ్యవర్తుల ప్రమేయం లేకుండా అందుబాటు ధరలకు నాణ్యమైన ఇసుకను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లతో సహా స్థానిక అవసరాలను తీర్చడానికి జిల్లాలోని ప్రతి 20 కిలోమీటర్లకు ఒక ఇసుక బజార్‌ను ఏర్పాటు చేస్తామని మంత్రి ప్రకటించారు. సంగారెడ్డిలో సహజ ఇసుక రీచ్‌లు లేనందున, ప్రభుత్వం ఇసుక బజార్‌లను ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని చెప్పారు.

**PTC/SR**

----------------------

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**

నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన 8 మంది ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ రోహిత్ రాజ్ ఎదుట లొంగిపోయారు. వీరికి ప్రభుత్వం తక్షణ సహాయం కింద ఒక్కొక్కరికి 25 వేల రూపాయలు అందజేసింది. ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ.. ఈ ఏడాది లో ఇప్పటి వరకు 314 మంది మావోయిస్టులు స్వచ్ఛందంగా లొంగిపోయినట్లు తెలిపారు. నిషేధిత మావోయిస్టు పార్టీలో పనిచేస్తున్నవారు ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలిసేందుకు ముందుకు రావాలని.. వారికి ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా ప్రోత్సహం అందిస్తామని ఎస్పీ తెలిపారు.

**PTC-B.KGM**

------------------------

**CABINET**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఈ నెల 29న జరుగుతుంది. హైదరాబాద్‌లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో మధ్యాహ్నం ఈ మంత్రి మండలి సమావేశం జరుగుతుందని ఒక అధికారిక ప్రకటన పేర్కొంది.

**PN**

-----------------------

**పెద్దపల్లి జిల్లా**

పెద్దపల్లి జిల్లా, ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన చికిత తానిపర్తి ప్రపంచ విలువిద్య యువజన చాంపియన్‌షిప్ పోటీల్లో అండర్-21 మహిళల విభాగంలో బంగారు పతకం సాధించిన తొలి భారత క్రీడాకారిణిగా రికార్డు నెలకొల్పింది. ఈ సందర్భంగా చికిత తండ్రి శ్రీనివాస్ ఆకాశవాణి ప్రతినిధితో మాట్లాడుతూ... ఆనందం వ్యక్తం చేశారు.

**---------- బైట్ ---------**

**పీటీసీ - పెద్దపల్లి**

-------------------------

**రక్షణ మంత్రి**

రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ విశాఖపట్నంలోని తూర్పు నావికాదళ కమాండ్‌లో రెండు అధునాతన యుద్ధ నౌకలు - ఉదయగిరి, హిమగిరిలను ఈ రోజు భారత నౌకాదళంలోకి చేర్చారు. భారత నావికాదళ ఆధునికీకరణను వేగవంతం చేస్తూ రెండు ప్రతిష్టాత్మక షిప్ యార్డుల నుంచి తయారైన రెండు అధునాతన యుద్ధ నౌకలను ప్రారంభించడం ఇదే తొలిసారి. ఇది నౌకాదళాన్ని ఆధునికీకరించడంలో, అధునాతన యుద్ద నౌకలను తయారు చేయడంలో భారత్ సామర్థ్యాన్ని సూచిస్తోంది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రక్షణ రంగంలో భారత ప్రభుత్వం తీసుకున్న 'మేక్ ఇన్ ఇండియా', 'ఆత్మనిర్భర్ భారత్' కార్యక్రమాల విజయాన్ని సూచిస్తుందని అన్నారు.

**బైట్: రాజ్నాథ్ సింగ్**

**NSD**

---------------------------

**FESTIVAL**

వచ్చే ఏడాది జనవరిలో దేశంలో జరిగే న్యూజిలాండ్ ఉత్సవాన్ని నిర్వహించడంలో తెలంగాణ రాష్ట్రం కీలక పాత్ర పోషిస్తుందని, రాష్ట్ర భాష సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ తెలిపారు. ఈరోజు హైదరాబాద్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆయన... దేశంలో జరగనున్న న్యూజిలాండ్ ఉత్సవంలో తెలంగాణ ప్రభుత్వం ఒక రోజు ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తుందని చెప్పారు. తెలంగాణ సంస్కృతి, వంటకాలు, ఫ్యాషన్, పర్యాటక రంగం ద్వారా భారత్- న్యూజిలాండ్ సంబంధాలను ప్రోత్సహించడంలో ఈ చర్య ఒక ముందడుగని మామిడి హరికృష్ణ అన్నారు. ఈ నెల 14 – 19 తేదీల మధ్య న్యూజిలాండ్‌లో జరిగిన ఇండియన్ ఫెస్టివల్ - ఇరు దేశాల దౌత్యవేత్తలు, వ్యాపారవేత్తలు, కళాకారుల సంఘాలను ఒకచోటకు చేర్చిందని ఆయన అన్నారు.

**(SB- HARIKRISHNA)**

**MSL**

------------------------

## WEATHER

రానున్న 24 గంటల్లో రాష్ట్రంలోని భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్, ములుగు, వరంగల్ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు బలహీనంగా ఉన్నాయి. హైదరాబాద్‌లో ఈ మధ్యాహ్నం తేలికపాటి వర్షం కురిసింది. నగరంలోని పలు చోట్ల ఉరుములు, ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయని ఆ శాఖ పేర్కొంది.

**PN**

--------------------------

## CHILD RIGHTS

బాలల హక్కుల కమిషన్ ఛైర్‌పర్సన్ - కొత్తకోట సీత దయాకర్ రెడ్డి తన సభ్యులతో కలిసి హైదరాబాద్‌లోని విద్యానగర్‌లో ఆంధ్ర మహిళా సభ నిర్వహిస్తున్న దుర్గాబాయి దేశ్‌ముఖ్ వృత్తి శిక్షణ, వికలాంగుల పునరావాస కేంద్రాన్ని సందర్శించారు. ఈ కేంద్రం వికలాంగులకు విద్య పునరావాస సేవలను అందిస్తుంది. వీటిలో మేధో వైకల్యం ఉన్న పిల్లల కోసం ఒక ప్రత్యేక పాఠశాల కూడా ఉంది. కమిషన్ సభ్యులు సిబ్బందితో సంభాషించి, పాఠశాలలు నిర్వహించబడే విధానం, అందించే విద్య పద్ధతుల గురించి అడిగి తెలుసుకున్నారు. మానసిక వికలాంగులకు అందిస్తున్న బోధనా విధానాన్ని వారు అభినందించారు.

**PN**

-------------------------